## ముందుంది మొసళ్ల పండుగ అంటే ఇదేనేమో!

**కర్ణాటకలో కరెంటు కష్టాలపై కేటీఆర్ ట్వీట్**

హైదరాబాద్, అక్టోబరు 24 (నమస్తే తెలంగాణ): కర్ణాటక రైతుల విద్యుత్తు ఆందోళనల నేపథ్యంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి కే తారకరామారావు ఆసక్తికర ట్వీట్ చేశారు. కర్ణాటకలో విద్యుత్తు కోతలు శృతి మించడంతో ఆగ్రహించిన రైతులు ఇటీవల ఒక విద్యుత్తు సబ్‌స్టేషన్‌లో మొసళ్లను వదిలారు. ఈ వీడియోను రీట్వీట్ చేసిన కేటీఆర్.. 'ముందున్నది మొసళ్ల పండుగ అంటే ఇదేనేమో!' అంటూ సెటైర్లు వేశారు. కర్ణాటకలో కరెంటు కోసం రైతులు విద్యుత్తు సబ్‌స్టేషన్లలో మొసళ్లను వదలాలా? అని ప్రశ్నించారు. కర్ణాటకలో అర్ధరాత్రి దాటిన తరువాత త్రీఫేజ్ కరెంటు ఇవ్వడంతో కాంగ్రెస్ ప్రభుత్వంపై రైతులు వినూత్న రీతుల్లో నిరసన వ్యక్తం చేస్తున్నారు.

# కాంగ్రెస్‌కు ఓటేస్తే మాకు పట్టినగతే

- కాంగ్రెస్ పార్టీ ఆరు హామీలు ఆరు నెలలు కూడా ఉండవు
- కర్ణాటకలో మూడు గంటల కరెంట్ సరఫరాకే దిక్కులేదు
- గద్వాలలో ప్లకార్డులతో ప్రదర్శన
- పాతబస్టాండ్ వద్ద రోడ్డుపై బైఠాయించి రైతుల నిరసన
- తెలంగాణ రైతు పథకాలపై కర్ణాటక రైతుల ప్రశంస

కాంగ్రెస్‌కు ఓటు వేయొద్దంటూ జోగుళాంబ గద్వాల జిల్లా కేంద్రంలో ప్లకార్డులు ప్రదర్శిస్తున్న కర్ణాటక రైతులు

గద్వాల, అక్టోబర్ 24 : 'కాంగ్రెస్‌కు ఓటేస్తే కష్టాలు తప్పవు. వారు ఇచ్చిన హామీలకు ఆశపడి మేం ఓట్లు వేశాం. ఇప్పుడు గోస పడుతున్నాం. కర్ణాటకలో ఐదు హామీలు ఇచ్చింది.. ఇప్పటివరకు ఒక్కటి కూడా నెరవేర్చలేదు. మహిళల కోసం ఉచిత బస్సులు పెట్టారు. దీంతో కొంత దుర్వినియోగం అవుతుంది. తెలంగాణలో పొరపాటున కాంగ్రెస్‌కు ఓటేస్తే రైతులతోపాటు ప్రజలు ఉరి వేసుకోవాల్సి వస్తుంది. కాంగ్రెస్‌ను నమ్మి తెలంగాణ ప్రజలు ఓటు వేయొద్దు' అని సూచిస్తూ కర్ణాటకలోని రాయిచూర్‌కు చెందిన రైతులు మంగళవారం జోగుళాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని పాతబస్టాండ్ ఆవరణలో ప్లకార్డులు ప్రదర్శించడంతోపాటు రోడ్డుపై బైఠాయించి ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా కల్యాణ కర్ణాటక రైతు సంఘం అధ్యక్షుడు ధర్మారెడ్డి మాట్లాడుతూ.. కర్ణాటకలో గత ప్రభుత్వాలు రైతులకు 12 గంటల కరెంట్ ఇస్తే.. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత కనీసం 3 గంటల కరెంట్ కూడా ఇవ్వడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. దీంతో వరి పైరు ఎండిపోతుందని, ఈ విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లినా పట్టించుకోవడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. హామీలు అమలుచేయలేక ప్రభుత్వం చతికిల పడిపోయిందని విమర్శించారు. ప్రస్తుతం తెలంగాణలో కాంగ్రెస్ నేతలు ఆరు హామీల పేరిట ప్రజలను మోసం చేసేందుకు ప్రయత్నిస్తున్నారని, వారు చెప్పే ఆరు హామీలు ఆరు నెలలు కూడా అమలు కావని హెచ్చరించారు. కాంగ్రెస్‌ను నమ్మి రైతులు, ప్రజలు ఓటేస్తే ఉరి వేసుకోవాల్సిన పరిస్థితులు ఏర్పడతాయని చెప్పారు. కర్ణాటకలో పంటలు ఎండిపోతున్నా.. రైతులు మరణిస్తున్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదని మండిపడ్డారు. తెలంగాణలో ముఖ్యమంత్రి కేసీఆర్ రైతు సంక్షేమం కోసం పాటుపడుతున్నారని కొనియాడారు. 24 గంటల ఉచిత విద్యుత్తు ఇవ్వడంతో ఇక్కడి రైతులు సిరులు పండిస్తున్నారని, రైతు అకస్మాత్తుగా మరణిస్తే రూ.5 లక్షల బీమా ఇస్తున్నారని.. అలాంటి పథకాలు తమ వద్ద కూడా అమలు చేయాలని కర్ణాటక సర్కార్‌ను డిమాండ్ చేస్తున్నామని చెప్పారు. కాంగ్రెస్‌కు ఓటు వేయొద్దని కోరుతూ తెలంగాణ వ్యాప్తంగా ఆందోళనలు చేపడుతామని తెలిపారు. కర్ణాటకలో కరెంట్ కష్టాలు ఎదుర్కొంటూ ప్రజలు చీకట్లో మగ్గుతున్నారని, కాంగ్రెస్ ఇచ్చే మోసపూరిత వాగ్దానాలు నమ్మి మోసపోద్దని కోరారు.

## కాంగ్రెస్‌ను నమ్మి మోసపోయాం

- తెలంగాణ ప్రజలు మోసపోవద్దు
- కర్ణాటక రాష్ట్ర రైతుల స్పష్టీకరణ

నిజాంసాగర్, అక్టోబర్ 24: 'కర్ణాటక అసెంబ్లీ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ చెప్పిన మాటలు విని గెలిపించాం. ప్రభుత్వం ఏర్పడి ఆరు నెలలు గడుస్తున్నా ఒక్క హామీ నెరవేర్చలేదు. హామీలన్నీ బూటకమేనని తేలిపోయింది. కాంగ్రెస్‌ను నమ్మి మేము మోసపోయాం. మీరు మోసపోవద్దు' అని కర్ణాటక రైతులు సూచించారు. కామారెడ్డి జిల్లా జుక్కల్ నియోజకవర్గ సరిహద్దుల్లో ఉండే కర్ణాటక రాష్ట్రం కరంజీ గ్రామానికి చెందిన రైతులు రాంరెడ్డి, సురేశ్ ఎక్లారా, విజయ్‌కుమార్ చిక్లి తదితరులు మంగళవారం జుక్కల్ మండల కేంద్రంలో మీడియాతో మాట్లాడారు. ఆరు నెలల్లోనే కాంగ్రెస్ నిజస్వరూపం బయటపడిందని అన్నారు. తెలంగాణలో మంచి పరిపాలన కొనసాగుతున్నదని కితాబిచ్చారు. కాంగ్రెస్ నాయకుల మాటలు విని ఆ పార్టీకి ఓటు వేశారో ఇక అంతేనని హెచ్చరించారు. అధికారంలోకి వచ్చి ఆరు నెలలు గడుస్తున్నా ఒక్క హామీ కూడా అమలు చేయలేదని మండిపడ్డారు. కర్ణాటకలో ఇచ్చిన హామీలనే తెలంగాణలోనూ ఇస్తున్నారని, తమ రాష్ట్రంలో అమలు చేయనివారు తెలంగాణలో అమలు చేస్తారా? ఆలోచించాలని కోరారు. తమను మోసగించిన కాంగ్రెస్ పార్టీని వచ్చే లోక్‌సభ, స్థానిక సంస్థల ఎన్నికల్లో చిత్తుగా ఓడిస్తామని హెచ్చరించారు.

## బీఆర్ఎస్ కోసం యూపీ రైతు ప్రచారం

- ఇక్కడి పథకాలకు ఆకర్షితుడైన దళిత నేత
- నెల రోజులుగా ఇక్కడ మకాం వేసి ప్రచారం
- బీఆర్ఎస్ అధికారంలోకి ఎందుకు రావాలో వివరిస్తున్న రాఘవేంద్రకుమార్

రాఘవేంద్రకుమార్‌ను సత్కరిస్తున్న కోటపాటి నరసింహనాయుడు

హైదరాబాద్, అక్టోబర్ 24(నమస్తే తెలంగాణ): రైతు సంక్షేమానికి తెలంగాణ ప్రభుత్వం చేస్తున్న కృషి, అమలు చేస్తున్న పథకాలకు ఆకర్షితుడైన ఉత్తరప్రదేశ్ రైతు నాయకుడు, దళిత ఉద్యమకారుడు రాఘవేంద్రకుమార్ తెలంగాణలో బీఆర్ఎస్‌కు మద్దతుగా ప్రచారం నిర్వహిస్తున్నారు. రైతులపై ప్రభుత్వం చూపుతున్న శ్రద్ధ, పథకాల గొప్పతనాన్ని ప్రజలకు వివరిస్తున్నారు. జీహెచ్ఎంసీ సహా జిల్లాల్లోనూ నెల రోజులుగా ప్రచారం నిర్వహిస్తూ బీఆర్ఎస్ మరోమారు అధికారంలోకి రావాల్సిన ఆవశ్యకతను నొక్కి చెబుతున్నారు. విషయం తెలిసిన దక్షిణ భారత రైతు సంఘం అధ్యక్షుడు కోటపాటి నరసింహనాయుడు ఆయనను సత్కరించారు.

**ఇలాంటి ప్రభుత్వాన్ని వదులుకోకండి**

తెలంగాణలో రైతు సంక్షేమాన్ని కోరే ప్రభుత్వం ఉందని, అది వారి అదృష్టమని రాఘవేంద్రకుమార్ పేర్కొన్నారు. ఇలాంటి ప్రభుత్వాన్ని వదులుకోవద్దని కోరారు. రైతుల క్షేమాన్ని కోరే బీఆర్ఎస్ లాంటి ప్రభుత్వం తమకు లేదని, తమ రాష్ట్రంలో దళితులు, రైతులు ఇంకా కష్టాలు పడుతూనే ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ మరోమారు అధికారంలోకి రావాలని ఆకాంక్షిస్తున్నట్టు తెలిపారు. కాంగ్రెస్ కనుక అధికారంలోకి వస్తే ఈ పథకాలను అమలు చేస్తుందో.. లేదోనని అనుమానం వ్యక్తం చేశారు. బీఆర్ఎస్‌కు మద్దతు ఇవ్వాలని హైదరాబాద్ సహా రాష్ట్రంలో స్థిరపడిన యూపీ వాసులకు ఆయన సూచించారు.

## ఎమ్మెల్సీ పదవులను వీడి మాట్లాడండి

- నైతిక విలువలు ఉంటే బీఆర్ఎస్ సభ్యత్వాన్ని వదులుకోండి
- కసిరెడ్డి, కూచుకుంట్లకు వెంకటేశ్వర్‌రెడ్డి డిమాండ్

హైదరాబాద్, అక్టోబర్ 24 (నమస్తే తెలంగాణ): కాంగ్రెస్ తరపున అసెంబ్లీ ఎన్నికల్లో పోటీచేస్తున్న కసిరెడ్డి నారాయణరెడ్డి, కూచుకుంట్ల దామోదరరెడ్డికి నైతిక విలువలుంటే వెంటనే ఎమ్మెల్సీ పదవులకు, బీఆర్ఎస్ పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా చేయాలని తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ మాజీ చైర్మన్ అల్లీపురం వెంకటేశ్వర్‌రెడ్డి డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ ఎమ్మెల్సీలుగా గెలిచిన వీరిద్దరు కాంగ్రెస్ పార్టీ పంచన చేరడం సరికాదని ఓ ప్రకటనలో పేర్కొన్నారు. బీఆర్ఎస్ సభ్యత్వానికి రాజీనామా చేయకుండా కాంగ్రెస్ తరపున ఎన్నికల్లో పోటీచేయడం, ఆ పార్టీ తరపున ప్రచారం చేయడంలో ఆంతర్యమని ఏమిటని ఆయన ప్రశ్నిస్తూ.. రాజకీయ విలువలేని వీరిద్దరికీ ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా ఓటర్లు తగిన బుద్ధి చెప్పడం ఖాయమని హెచ్చరించారు.

## కేసీఆర్ హ్యాట్రిక్ కోసం కేదార్‌నాథ్‌లో పూజలు

*నిర్మల్ జిల్లా ఖానాపూర్ మండలంలోని సూర్జాపూర్ గ్రామానికి చెందిన బీఆర్ఎస్ మండల శాఖ యూత్ ఉపాధ్యక్షుడు సుద్దాల మహిపాల్.. కేసీఆర్ హ్యాట్రిక్ సీఎం కావాలని, ఖానాపూర్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి భూక్యా జాన్సన్‌నాయక్ అధిక మెజార్టీతో గెలవాలని మంగళవారం ఉత్తరాఖండ్ రాష్ట్రంలోని కేదార్‌నాథ్ ఆలయంలో శివుడికి పూజలు చేశారు. అనంతరం కేదార్‌నాథ్ ఆలయం వద్ద, మంచు పర్వతంపై సీఎం కేసీఆర్, మంత్రులు కేటీఆర్, అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డి, భూక్యా జాన్సన్‌నాయక్ ఫొటోలతో కూడిన ఫ్లెక్సీని ప్రదర్శించారు.*
*-ఖానాపూర్ రూరల్*

వృద్ధురాలికి నగదును అందజేసి ఓటు అభ్యర్థిస్తున్న కాంగ్రెస్ షాద్‌నగర్ అభ్యర్థి వీర్లపల్లి శంకర్

## కోడ్ ఉల్లంఘించి కాంగ్రెస్ డబ్బుల పంపిణీ

నందిగామ, అక్టోబర్24: ఎన్నికల కోడ్‌ను ఉల్లంఘించి కాంగ్రెస్ నేతలు డబ్బులు పంచుతూ ప్రచారం నిర్వహిస్తున్నారు. మంగళవారం రంగారెడ్డి జిల్లా చేగూరులో షాద్‌నగర్ కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి వీర్లపల్లి శంకర్.. ఓ వృద్ధురాలి చేతికి డబ్బులు ఇచ్చి ఓటు అభ్యర్థించారు. ఈ విషయమై అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని బీఆర్ఎస్ నేతలు, కార్యకర్తలు డిమాండ్ చేస్తున్నారు.

## 3 కోట్ల విలువైన బంగారం సీజ్

రఘునాథపల్లి, అక్టోబర్ 24: జనగామ జిల్లా కోమాళ్ల టోల్‌గేట్ వద్ద రూ.3 కోట్ల విలువైన బంగారాన్ని సోమవారం అర్ధరాత్రి పోలీసులు పట్టుకున్నారు. పోలీసుల వివరాల ప్రకారం.. హైదరాబాద్ నుంచి బీపీసీ లాజిస్టిక్ వాహనంలో టైటాన్, మలబార్ గోల్డ్ షాప్‌లకు సంబంధించిన బంగారాన్ని సరైన అనుమతి పత్రాలు లేకుండా తరలిస్తున్నారు. ఇందులో టైటాన్ కంపెనీది 2506.56 గ్రాములు, మలబార్ గోల్డ్‌కు సంబంధించిన 2934.836 గ్రాముల బంగారం ఉన్నది. మొత్తం 5 కిలోల 441 గ్రాములకు గాను దీని విలువ రూ. 3.9 కోట్లు ఉంటుందని పోలీసులు అంచనా వేశారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్టు స్టేషన్‌ఘన్‌పూర్ ఏసీపీ శ్రీనివాస్‌రావు తెలిపారు.

# బీఆర్ఎస్‌పై గెలవడం అసాధ్యం

- 50 నియోజకవర్గాల్లో 50 శాతానికిపైగా ఓటు షేర్
- 2014 కన్నా 2018లో మరింత మెరుగైన ఫలితాలు
- అభ్యర్థులను కొనసాగించినా గణనీయంగా పెరిగిన ఆదరణ
- రాజకీయ పరిశీలకుల విశ్లేషణ

| | |
|---|---|
| 2014లో బీఆర్ఎస్ గెలిచిన స్థానాలు | 63 |
| 50% కన్నా ఎక్కువ ఓట్ షేర్ సాధించినవి | 19 |
| 2018లో బీఆర్ఎస్ గెలిచిన స్థానాలు | 88 |
| 50% కన్నా ఎక్కువ ఓట్ షేర్ సాధించినవి | 50 |
| హరీశ్‌రావు సాధించిన ఓట్ షేర్ | 78.59% |
| కేటీఆర్ సాధించిన ఓట్ షేర్ | 70.89% |
| ఆరూరి రమేశ్ సాధించిన ఓట్ షేర్ | 69.35% |
| డాక్టర్ సంజయ్ సాధించిన ఓట్ షేర్ | 65.27% |

హైదరాబాద్, అక్టోబర్ 24 (నమస్తే తెలంగాణ): రాష్ట్రంలో బీఆర్ఎస్ తిరిగి అధికారంలోకి రావడం లాంఛనమేనని రాజకీయ విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. ఈసారి కూడా ప్రతిపక్షాల కలలు నెరవేరే అవకాశం లేదని తేల్చి చెప్తున్నారు. ప్రస్తుత ఎన్నికల్లో మాదిరిగానే 2018 ఎన్నికల్లో కూడా చాలామంది అభ్యర్థులను సీఎం కేసీఆర్ మళ్లీ బరిలోకి దించారని, 2014 కన్నా మెరుగైన ఫలితాలు సాధించారని ఉదహరిస్తున్నారు. ఈసారి కూడా 'సీన్ రిపీట్' అవుతుందన్న విశ్వాసం వ్యక్తం చేస్తున్నారు.

**సగం కన్నా ఎక్కువ ఓట్లు బీఆర్ఎస్‌కే**

2014లో బీఆర్ఎస్ 63 సీట్లు గెలుచుకోగా ఆ పార్టీకి చెందిన 19 మంది అభ్యర్థులు 50% కన్నా ఎక్కువ ఓట్ షేర్ సాధించారు. 2018లో బీఆర్ఎస్ 88 సీట్లు గెలుచుకోగా.. 50 స్థానాల్లో 50% కన్నా ఎక్కువ ఓట్ షేర్ లభించింది. ఆ మేరకు ప్రజాదరణ పెరిగిందని రాజకీయ పరిశీలకులు విశ్లేషిస్తున్నారు. 2018లో మంత్రి హరీశ్‌రావుకు 78.59%, మంత్రి కేటీఆర్‌కు 70.89%, ఎమ్మెల్యే ఆరూరి రమేశ్‌కు 69.35%, ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్‌కుమార్‌కు 65.27% శాతం ఓటు షేర్ వచ్చింది. బీఆర్ఎస్ పట్ల ప్రజాదరణ ఇంత బలంగా ఉన్న 50 స్థానాల్లో ఆ పార్టీ అభ్యర్థులను ఓడించడం ప్రతిపక్షాలకు కష్టమేనని చెప్తున్నారు. అంతర్గత కుమ్ములాటలతో సతమతం అవుతున్న కాంగ్రెస్, ఉనికిలో లేకుండా పోతున్న బీజేపీ వంటి పార్టీల ప్రభావం ఆయా స్థానాల్లో నామమాత్రమేనని స్పష్టం చేస్తున్నారు.

**బీఆర్ఎస్ శ్రేణుల కదనోత్సాహం**

కాంగ్రెస్ నేతలు, శ్రేణులు కొన్నేండ్లుగా ప్రజల మధ్య లేరని, ఎన్నికల నేపథ్యంలో కాస్త హడావుడి చేస్తున్నారనేది రాజకీయ పరిశీలకుల విశ్లేషణ. బీజేపీకి అనేకచోట్ల లీడర్లు, క్యాడర్ లేరు. ఇదే సమయంలో బీఆర్ఎస్ కదనోత్సాహంతో కదులుతున్నదని, ప్రణాళిక ప్రకారం సాగుతున్నదని వివరిస్తున్నారు. సీఎం కేసీఆర్ ఏ పథకాన్ని ప్రారంభించినా బీఆర్ఎస్ నేతలు ప్రజల మధ్యకు వెళ్లి లబ్ధిదారులను నేరుగా కలుస్తున్నారని, ఇది ఆ పార్టీకి ఓటింగ్ శాతాన్ని పెంచుతుందని భావిస్తున్నారు. గత ఏడాది నిర్వహించిన ఆత్మీయ సమ్మేళనాలతోనే బీఆర్ఎస్ శ్రేణులను ఎన్నికలకు సిద్ధమయ్యాయయని, అప్పటికి కాంగ్రెస్, బీఆర్ఎస్ సోదిలోనే లేవని గుర్తుచేస్తున్నారు. బీఆర్ఎస్ పూర్తి జాబితా విడుదల చేయడంతో తాము ఎవరి గెలుపుకోసం పని చేయాలో, ప్రజలకు ఏమని చెప్పాలో బీఆర్ఎస్ కార్యకర్తలకు స్పష్టత ఉన్నదని, కాంగ్రెస్, బీజేపీలో ఆ పరిస్థితి లేదని చెప్తున్నారు.

**అభ్యర్థులను మార్చకపోయినా..**

2018 ఎన్నికల్లో 50 శాతానికిపైగా ఓట్ షేర్ సాధించిన ఎమ్మెల్యేల్లో 13 మంది 2014లో గెలిచి, మరోసారి బరిలో నిలిచినవారే. చాలామందికి ఓటు షేర్ ఐదేండ్లలో మరింత పెరిగింది. దీనిని బట్టి వారికి ప్రజల్లో ఆదరణ పెరిగిందని వివరిస్తున్నారు. ఉత్తర తెలంగాణలో బీఆర్ఎస్ చాలా బలంగా ఉన్నదని చెప్తున్నారు. ఉమ్మడి మెదక్, ఉమ్మడి రంగారెడ్డి, ఉమ్మడి కరీంనగర్ జిల్లాల్లో కలిపి 37 సీట్లు ఉండగా ఇందులో 31 సీట్లు (84%) బీఆర్ఎస్ గెలుచుకోవడం విశేషం. ఇందులో 24 సీట్లలో 50 శాతానికిపైగా ఓట్ షేర్ సాధించినట్టు విశ్లేషిస్తున్నారు. కర్ణాటక, మహారాష్ట్ర సరిహద్దు జిల్లాలపై ఆయా రాష్ట్రాల రాజకీయాల ప్రభావం కూడా కొంత ఉంటుందని చెప్తున్నారు. కర్ణాటకలో బీజేపీ ఎందుకు ఓడిపోయిందో, కాంగ్రెస్ గెలిచిన తర్వాత రాష్ట్రం క్రమంగా అంధకారంలో ఎలా మునిగిపోతున్నదో వారు స్వయంగా చూస్తున్నారని విశ్లేషకులు గుర్తు చేస్తున్నారు. మహారాష్ట్రలో అభివృద్ధిని పక్కనబెట్టి రాజకీయ అనిశ్చితి, ప్రభుత్వాలు కూలిపోవడం, పార్టీలు చీలిపోవడం వంటి పరిణామాలను ప్రజలు గమనిస్తున్నారని వివరించారు. సరిహద్దు నియోజకవర్గాల ప్రజలు సీఎం కేసీఆర్ నేతృత్వంలోని సుస్థిర, అభివృద్ధి, సంక్షేమ పాలనను, పొరుగు రాష్ట్రాల్లోని పరిస్థితిని బేరీజు వేసుకుంటారని చెప్తున్నారు.

## హమ్మయ్య పైసలు మిగిలె

- రాష్ట్ర బీజేపీ నేతల వింత పరిస్థితి
- జాబితాపై కొందరికి సంతోషం
- మరికొందరికి అసంతృప్తి

హైదరాబాద్, అక్టోబర్ 24 (నమస్తే తెలంగాణ): బీజేపీ అభ్యర్థుల మొదటి జాబితా ఆ పార్టీలో విచిత్ర పరిస్థితిని సృష్టించింది. తమకు టికెట్ రాలేదని కొందరు ఆగ్రహం వ్యక్తం చేస్తుండగా, మరికొందరు టికెట్ రాకపోవుడే మంచిగైందని మురిసిపోతున్నారు. పార్టీ ఉనికిలో లేని సమయంలో సొంత ఖర్చుతో పార్టీని నిలబెట్టామని, తీరా టికెట్ల కేటాయింపులో అన్యాయం చేశారని కొన్ని నియోజకవర్గాల నేతలు ఆవేదన చెందుతున్నారు. ఇతరులకు, వేరే పార్టీల నుంచి వచ్చినవారికి టికెట్లు కేటాయించారని మండిపడుతున్నారు. తాజాగా సిరిసిల్లకు చెందిన బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు అవునూరి రమాకాంత్‌రావు రాజీనామా చేశారు. పార్టీలో కార్యకర్తల త్యాగాలకు గుర్తింపు లేదని, నియంతృత్వం పెరిగిపోయిందని ఆరోపించారు. బీజేపీ టికెట్ రాకపోవడమే మంచిదైందని, పైసలు మిగిలాయని పలువురు నేతలు సన్నిహితుల వద్ద ఆనందం వ్యక్తం చేస్తున్నట్టు తెలిసింది. గత రెండు దఫాల్లో పార్టీ ఆదేశాల మేరకు పోటీ చేశామని, ఎన్నికల ఖర్చు తప్ప డిపాజిట్ కూడా రాలేదని తమ అనుభవాలను నెమరవేసుకుంటున్నారు. మరికొందరు టికెట్లు పొందిన అభ్యర్థులు తమకు బదులుగా వేరే వాళ్లను చూసుకోవాలని రాష్ట్ర నాయకత్వాన్ని కోరుతున్నట్టు సమాచారం.

# రేవంత్ భస్మాసుర 'హస్తం'

- వ్యవహారశైలి నచ్చక ముఖ్య అనుచరులు దూరం
- ఇంతకాలం ఖర్చు చేసి పక్క పార్టీల వైపు చూపు
- తాజా పరిణామాలపై అభిప్రాయం అసంతృప్తి



**స్పెషల్ టాస్క్ బ్యూరో**

హైదరాబాద్, అక్టోబర్ 24 (నమస్తే తెలంగాణ): పీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డికి ఇంతకాలం గట్టి మద్దతుదారులుగా నిలిచిన హార్డ్ కోర్ సన్నిహితులు, సీనియర్ నేతలు ఒక్కొక్కరుగా కాంగ్రెస్ పార్టీకి దూరమవుతున్నారు. తమతో సన్నిహితంగా మెలుగుతూనే నెత్తిన భస్మాసుర హస్తం పెట్టాడని రగిలిపోతున్నారు. 'టికెట్ మీకే పక్కా..' అంటూ ఇంతకాలం నమ్మబలికి తీరా సమయానికి హ్యాండ్ ఇచ్చాడని సన్నిహితులే ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. రేవంత్ టికెట్లు అమ్ముకుంటున్నారని ఇప్పటివరకు ఆయన వ్యతిరేకవర్గీయులు ఆరోపించగా, తాజాగా ఆయన సన్నిహితులే ఇలాంటి ఆరోపణలు చేస్తున్నారు. ఈ పరిణామం అధిష్ఠానం పెద్దలకు కూడా చికాకుగా మారిందని ఆ పార్టీ వర్గాల సమాచారం. పీసీసీ అధ్యక్షుడిగా రేవంత్‌రెడ్డి నియామకాన్ని పార్టీ సీనియర్లు ఆదిలోనే తీవ్రంగా వ్యతిరేకించారు. అయినప్పటికీ పలువురు నేతలు రూ.కోట్లు ఖర్చు పెట్టి రేవంత్‌రెడ్డికి అండగా నిలిచారు. కనీసం ఆ విశ్వాసమైనా లేకుండా రేవంత్‌రెడ్డి వ్యవహరిస్తుండటంతో బాధతోనే పార్టీని వీడుతున్నట్టు పలువురు నేతలు వాపోతున్నారు. పార్టీకి కీలకమైన ఎన్నికల సమయంలో రేవంత్‌రెడ్డి వ్యవహార శైలిపై అధిష్ఠానం పెద్దలు తీవ్ర అసంతృప్తితో ఉన్నట్టు పార్టీ వర్గాల సమాచారం.

**ఎల్బీనగర్ నేతల పరిస్థితి అదే**

ఎల్బీనగర్ నియోజకవర్గానికి చెందిన సన్నిహితులు కూడా ఉప్పల్ నాయకులకు ఎదురైన చేదు అనుభవాలనే చవి చూస్తున్నారు. రేవంత్ సన్నిహితుడిగా ముద్రపడిన సీనియర్ నాయకుడు మల్‌రెడ్డి రాంరెడ్డి ఎల్బీనగర్ టికెట్ ఆశిస్తున్నారు. సరూర్‌నగర్ స్టేడియంలో ప్రియాంకాగాంధీ పాల్గొన్న సభకు అన్నీ తానై కోట్లు ఖర్చు చేశారు. తీరా మాజీ ఎంపీ మధుయాష్కీ ఇక్కడి నుంచి టికెట్ కోసం దరఖాస్తు చేసుకోవడం పార్టీలో కలవరం సృష్టించింది. మల్‌రెడ్డి రాంరెడ్డితోపాటు పార్టీని కాపాడుకోవడానికి అష్టకష్టాలు పడిన నాయకులను పక్కనపెట్టి మధుయాష్కీ పట్ల రేవంత్‌రెడ్డి మొగ్గు చూపుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పుడు మధుయాష్కీని కూడా కాదని ఇటీవల కాంగ్రెస్‌లో చేరిన ముద్దగోని రామ్మోహన్‌కు టికెట్ ఇప్పించేందుకు ప్రయత్నిస్తున్నాడని ఎల్బీనగర్ నాయకులు మండిపడుతున్నారు. ఖైరతాబాద్ నియోజకవర్గంలో డాక్టర్ రాబిన్‌రెడ్డి కూడా రేవంత్‌రెడ్డికి సన్నిహితుడు. ఆయనకు టికెట్ ఇప్పిస్తానని ఆశ పెట్టారు. అయితే పీజేఆర్ కూతురు విజయారెడ్డి పార్టీలో చేరగానే రాబిన్‌రెడ్డిని పక్కన పెట్టారు. దీంతో ఆయన పార్టీకి దూరమయ్యారు. సనత్‌నగర్ నుంచి మాజీ ముఖ్యమంత్రి మర్రి చెన్నారెడ్డి మనుమడు టికెట్ ఆశిస్తుండగా తాజాగా కోటా నీలిమ తెరపైకి రావడంతో పార్టీలో అలజడి మొదలైంది. జూబ్లీహిల్స్‌లో మాజీ ఎమ్మెల్యే పీజేఆర్ తనయుడు విష్ణువర్ధన్‌రెడ్డికి పోటీగా మాజీ ఎంపీ అజహరుద్దీన్‌ను ఎగదువ్వుతున్నారు. శేరిలింగంపల్లిలో మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి అనుచరుడు రఘునందన్‌యాదవ్‌కు రేవంత్‌రెడ్డి మద్దతు ఇస్తుండటంతో స్థానిక నాయకులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మల్కాజిగిరిలో నందికంటి శ్రీధర్‌ను పక్కనపెట్టి మైనంపల్లి హనుమంతరావుకు టికెట్ ఇప్పించడంలోనూ రేవంత్‌రెడ్డి ప్రమేయం ఉండటంతో ఆయన కూడా పార్టీకి దూరమయ్యారు.

**ఉప్పల్‌లో సన్నిహితులకు హ్యాండ్**

గత అసెంబ్లీ ఎన్నికల్లో కొడంగల్‌లో ఓడిపోయిన రేవంత్‌రెడ్డి ఆ వెంటనే వచ్చిన లోక్‌సభ ఎన్నికల్లో మల్కాజిగిరి నుంచి పోటీ చేశారు. ఉప్పల్ నియోజకవర్గానికి చెందిన పలువురు నాయకులు ఆయన కోసం ఎంతో కృషి చేశారు. ముఖ్యంగా రాగిడి లక్ష్మారెడ్డి, ఏఎస్ రావునగర్ కార్పొరేటర్ శిరీష భర్త సోమశేఖర్‌రెడ్డి అండగా నిలిచారు. వ్యక్తిగతంగా రూ.కోట్లు ఖర్చు పెట్టారన్నది బహిరంగ రహస్యం. ఒక నాయకుడు అయితే పార్టీలో రేవంత్ నాయకత్వాన్ని బలోపేతం చేసేందుకు, ఆయన కాన్వాయ్ భారీగా ఉండటం కోసం అత్యంత ఖరీదైన 10 ఫార్చూనర్లు కొనుగోలు చేసి ఇచ్చినట్టు పార్టీ వర్గాల సమాచారం. అయితే టికెట్ల ఖరారు కసరత్తులో తనకు కష్టకాలంలో అండగా నిలిచినవారిని పక్కనపెట్టి పార్టీతో సంబంధం లేని, ప్రజల్లో పలుకుబడి లేనివారిని తెరపైకి తెచ్చి డబ్బుకే ప్రాధాన్యం ఇచ్చారని సన్నిహితులు ఆవేదన చెందుతున్నారు.

- బీఆర్ఎస్‌లోకి ముస్లిం యువత

*నిజామాబాద్ జిల్లా కేంద్రంలో మంగళవారం రాత్రి నిర్వహించిన మైనార్టీల ఆత్మీయ సమ్మేళనంలో అర్బన్ ఎమ్మెల్యే బిగాల గణేశ్ గుప్తా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వందలాది మంది ముస్లిం యువకులు బీఆర్ఎస్‌లో చేరారు. వారికి బిగాల గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ముఖ్యమంత్రి కేసీఆర్ మైనార్టీల సంక్షేమానికి కృషి చేస్తున్నారని, బీఆర్ఎస్ పాలనలో అన్ని మతాల ప్రజలు సంతోషంగా ఉన్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఎస్ఏ అలీం, మీర్ మజాజ్ అలీ, నవీద్ ఇక్బాల్, ఫయాజ్, అక్బర్ హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు. -నిజామాబాద్, (నమస్తే తెలంగాణ ప్రతినిధి)*

## 'మునుగోడు'ను సీపీఐకి కేటాయించాలి

**సీపీఐ జిల్లా కౌన్సిల్ ఏకగ్రీవ తీర్మానం**

నల్లగొండ ప్రతినిధి, అక్టోబర్ 24 (నమస్తే తెలంగాణ) : కాంగ్రెస్‌తో పొత్తులో భాగంగా నల్లగొండ జిల్లాలోని మునుగోడు నియోజకవర్గాన్ని సీపీఐకే కేటాయించాలని, లేదంటే కాంగ్రెస్‌తో స్నేహపూర్వక పోటీకి సిద్ధమని ఆ పార్టీ నేతలు పేర్కొంటున్నారు. ఈ మేరకు సీపీఐ నల్లగొండ జిల్లా కౌన్స